# నేడు సీఎం జగన్ భీమవరం పర్యటన వివరాలు



**భీమవరం,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 29వ తేదీ శుక్రవారం భీమవరం రానున్నారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల తల్లుల ఖాతాలో నేరుగా నిధులు జమ చేయనున్నారు. ఉదయం 10 గంటలకు తాడేపల్లి నుండి బయలుదేరి 10.05 గంటలకు అక్కడ ఉన్న హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.10 గంటలకు హెలికాప్టర్లో బయలుదేరి 10.40కి భీమవరం లూథరన్ హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్మించిన తెలిపారు వద్దకు చేరుకుంటారు. అక్కడ కొద్దిసేపు ప్రజా ప్రతినిధులతో సమావేశం అవుతారు. 10.55 గంటలకు హెలిపాడ్ నుండి బయలుదేరి 11.15కి సభా ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ రాష్ట్రంలోని విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన నిధులు తల్లో ఖాతాలో బటన్ నొక్కి జమ చేస్తారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం సీఎం జగన్ 12.30 గంటలకు సభా ప్రాంగణం నుంచి బయలుదేరి 12.40 గంటలకు లోథరన్ హైస్కూల్ హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో మాట్లాడతారు. మధ్యాహ్నం 1.45 గంటలకు హెలికాప్టర్లో బయలుదేరి తాడేపల్లి వెళతారు.


17 వ

సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,29 డిశంబర్ 2023

1






## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన డిప్యూటీ సీఎం

**భీమవరం,మేజర్‌న్యూస్:**రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 29వ తేదీ శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించను న్నారు. దీనికోసం జిల్లా కేంద్రమైన భీమవరంలో ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ఈ ఏర్పాట్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ గురువారం రాత్రి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి,భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ లతో సీఎం పర్యటన ఏర్పాట్లు చర్చించి సమీక్షించారు. తగు సూచనలు చేశారు. సభ ప్రాంగణాన్ని వేదికను మంత్రి కొట్టు పరిశీలించారు.

గురువారం రాత్రికి డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ భీమవరంలోనే బసచేయనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం భీమవరం నుంచి జగనన్న విద్యా దీవెన బటన్ నొక్కనున్నారు.

## సీఎం పర్యటన విజయవంతం చేయాలి

### శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు

**భీమవరం,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించి, విజయవంతం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు కోరారు .డిసెంబరు 29 వ తేదీ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి భీమవరం బహిరంగ సభలో పాల్గొని విద్యార్థులకు విద్యాదీవెన నిధులనువిడుదల చేయనున్నారు.

గురువారం ఈ సందర్భంగా హెలిప్యాడ్, సభావేదిక ప్రాంతాలను రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారులశాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్,నరసాపురం శాసన సభ్యులు ముదునూరి ప్రసాద రాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, శాసన మండలి సభ్యులు కవురు శ్రీనివాస్, జిల్లాఎస్పీ యు.రవిప్రకాష్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తో కలసి శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి.



శ్రీనివాస రాజు, యంబిసి చైర్మన్ పెంద్ర వీరన్న, డిసిసిబి చైర్మన్ పివియల్ నరసింహా రాజు, జిల్లా రెవిన్యూ అధికారి బి శివన్నారా యణ రెడ్డి,ఆర్డీవోలు కెశ్రీనివాసులురాజు, యంఅచ్యుతఅంబరీష్,కె చెన్నయ్య, పాలకొల్లు నియోజవర్గ ఇన్చార్జిగుడాలశ్రీహరి గోపాలరావు (గోపి),వివిధ శాఖల జిల్లా అధికారులు, పురపాలక సంఘం కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో సృజనాత్మక పెంపొందించేందుకు బాలోత్సవాలు దోహదం

### లిజిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి







**ఏలూరు, మేజర్ న్యూస్ :** హేలాపురి బాలోత్సవాలు నిర్వహణ ద్వారా చిన్నారుల్లో ప్రతిభను వెలికితీయవచ్చని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో హేలాపురి బాలోత్సవం- 4వ పిల్లల సంబరాల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం హేలాపురి బాలోత్సవ నిర్వహణ కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ విద్యతోపాటు చిన్నారులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు చేయడానికి వారిలో వున్న నైపుణ్యాన్ని వెలికితీయవచ్చని కలెక్టర్ తెలిపారు. హేలాపురి బాలోత్సవాలు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అయిన దివంగత షేక్ సాబ్జి వారి ఆద్వర్యంలో నిర్వహించుకోవడం జరిగేదని దురదుష్టవశాత్తు ప్రమాదానికి గురై మరణించడం వారు మనమధ్యలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. జిల్లాస్థాయిలో 7 మండలాలకు సంబంధించిన 137 స్కూల్స్ నుండి 7,500 మంది 69 అంశాల్లో పాల్గొనడం చాలా సంతోషదాయకమని అన్నారు. పెద్దల సమక్షంలో జరిగే కార్యక్రమాల నిర్వహణ కంటే చిన్నారుల కార్యక్రమాలు నిర్వహించడం కష్టసాధ్యమని కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, వివిధ సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు చాలా శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ప్రేమానురాగాలను పెంచుకోవాలని కనీసం వారితో గడపడానికి సమయం కేటాయించాలని అన్నారు. తల్లిదండ్రులు ఇటువంటి కార్యక్రమాల్లో వారి పిల్లలను గెలుపుకోసం కాకుండా భాగస్వామ్యం చేయడం ద్వారా వారిలో స్ఫూర్తిని కలిగించనవారవుతారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వడం ద్వారా వారు మెంటల్ గా ఫోన్లకే పరిమితమవుతున్నారని పదోతరగతి వరకు ఫోన్లు ఇవ్వకుండా చూడాలని తెలిపారు. పిల్లల్లో ఎక్కువగా పౌష్టికాహార లోపిస్తుందని దీనికి ప్రధాన కారణాలు తినుబం డారాలు, న్యూడిల్స్, బర్గర్లు, ఐస్ క్రీమ్స్ వంటివి అలవాటు చేయడ మేనని వీటిని తగ్గించి మంచి పౌష్టికాహారం అందించేలాగా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాప్రమాణాల మెరుగుకు నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా అభివృద్ధి చేశారని ప్రభుత్వ పాఠశాలల్లో చదువున్న విద్యార్థులకు ట్యాబ్స్, వీడియో టివి ల ద్వారా విద్యాబోధనలు ఇంగ్లీషు మీడియం ద్వారా విద్యను అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీల్లోను భాగస్వామ్యం చేయాలని పిల్లలను అన్నారు. తల్లిదండ్రులు బాలోత్సవాల కార్యక్రమానికి వారి పిల్లలను వివిధ కళారూపాల్లో శిక్షణనిచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం మంచి పరిణామని ఆమె అన్నారు. అనంతరం గెలుపొందిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరి ప్రశాంతి చేతులమీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ బాలోత్సవంలో జిల్లా కలెక్టర్ వారి చిన్నారులు అశ్రిత, రాస్మి, సహస్ర అన్విత, జిల్లా ఎస్పీ వారి చిన్నారులు హదస్సా, పాల్గొని ఆయా పోటీల్లో తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వారికి కూడా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హేలాపురి బాలోత్సవ ఆర్గనైజింగ్ సెక్రటరీ జివి నరసింహరావు, డిఇఓ శ్యామ్ సుందర్, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, కమిటీ సభ్యులు, స్వచ్ఛంధ సంస్థలు, దాతలు, తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ ఆలోచనలకు అనుగుణంగా జగనన్న పాలన .. డిప్యూటీ సీఎం 'కొట్టు'

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహావీరుడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం నీలాద్రిపురంలో ఆ గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌విగ్రహాన్ని గురువారం మంత్రికొట్టు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మొగల్ చక్రవర్తులను ఎదిరించి వీరోచితంగా పోరాడిన పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శం కావాలన్నారు. అణగారిన బడుగు బలహీన వర్గాల తరఫున కొన్ని వందల సంవత్సరాల క్రితమే పోరాడిన చరిత్ర పాపన్న గౌడ్ ది అన్నారు. పాపన్న గౌడ్ జీవిత చరిత్ర తెలుసుకుంటే అణగారిన వర్గాల కోసం ఆయన ఎంతగా పోరాడారో అర్థం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన పాపయ్య గౌడ్ ఆలోచనలకు దగ్గరగా ఉందని ఉదహరించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వైకాపా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. బీసీ లు అంటే వెనుకబడిన కులాలు కాదని వెన్నుముక లాంటి వారని చాటి చెప్పిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌తో బీసీలకు ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు. అంతకుముందు తెలుగుదేశం హయాంలో చంద్రబాబు ఆదరణ పథకంలో పనిముట్లు ఇచ్చి బీసీలను ఎదగకుండా చేశారని విమర్శించారు. సర్దార్ పాపన్న గౌడ్ తెలుగువాడు అయినందుకు మనందరం గర్వించాలన్నారు. ప్రజల కోసం జీవించి త్యాగాలు చేసిన చరిత్రకారుల గురించి తెలుసుకోవాల్సిన



అవసరం ఎంతైనా ఉందన్నారు. తన చేతుల మీదుగానే పాపయ్య గౌడ్ విగ్రహాలు మూడింటిని ఆవిష్కరించడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఆయన పోరాట పటిమను, వీరోచిత జీవితగాథను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని డిప్యూటీ సీఎంకొట్టు సత్యనారాయణ పిలుపునిచ్చారు.

గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాల క్రితమే లండన్ విక్టోరియన్ ఆల్బర్ట్ మ్యూజియంలో పాపయ్య గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పారు అన్నారు. కేం బ్రిడ్జి యూనివర్సిటీ పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పుస్తకంగా విడుదల చేసింది అన్నారు. 21 కోటలుకట్టి, 30 సంవత్సరాలు పాలించిన ఘన చరిత్ర పాపన్న గౌడ్‌కు ఉందన్నారు. తొలి తెలుగు బహుజన చక్రవర్తి అని పేర్కొన్నారు. సాధారణ కల్లుగీతకార్మికుడురాజు అయ్యా డని అదే పాపన్న గౌడ్ జీవిత చరిత్ర అన్నారు. ఇంకా ఈ సభలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, జడ్పీటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పి.శేషులత, గౌడ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తాతా శ్రీనివాసరావు, వ్యవస్థాపక అధ్యక్షుడు చలపాటి వెంకటేశ్వరరావు, బొర్ర కృష్ణ, నీలాద్రిపురం సర్పంచ్ రాజమహేంద్రవరపు లక్ష్మణరావు, ఎంపీటీసీ మట్టా సత్యనారాయణ, పెదతాడేపల్లి నాయకులుకారింకివీర్రాజు,మండలపార్టీ ప్రెసిడెంట్‌జడ్డు హరిబాబు, ఆరేపల్లి సుబ్బారావు, నీలాద్రిపురం ఉపసర్పంచ్ రామారావు, నీలాద్రిపురం గ్రామ గౌడ్ సంఘం అధ్యక్షులు దాసరి రాంబాబు, కార్యదర్శి కోమాల శ్రీను, కోశాధికారి చిటికబత్తుల అంజలి, సురకని రామారావు, మండల పార్టీ యూత్ ప్రెసిడెంట్ ములకాల రాంబాబు, మహిళా ప్రెసిడెంట్ నూనె రాధ, మాజీ కౌన్సిలర్ బడుగు పెద్ద, మట్టా రామశంకర గౌడ్, మట్టా రామకృష్ణ, వైస్ ఎంపీపీ సూర్పని రామకృష్ణ, గౌడ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మట్ట లక్ష్మి, తాతా కృష్ణారావు, తాతా జగదీష్, కోట రాంబాబు, సొసైటీ ప్రెసిడెంట్లు వెలిశెట్టి నరేంద్ర కుమార్, చిక్కాల సత్యనారాయణ, గుమ్మల్ల తాతారావు, చిట్టి బొమ్మల కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. తొలుత డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

## సీటు ఎవరికిచ్చినా గెలుపే లక్ష్యంగా కృషి

### టిడిపి - జనసేన సంయుక్త సమావేశంలో అప్పలనాయుడు,బడేటి చంటి






**ఏలూరు,మేజర్ న్యూస్:** సమిష్టిగా పనిచేసి వైసిపికి డిపాజిట్లు లేకుండా చేసి, అరాచక పాలనకు చమర గీతం పాడి ఏలూరు నియోజకవర్గంలో ఘన విజయం సాధిస్తామని జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ ఏలూరు నియోజకవర్గ కన్వీనర్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) స్పష్టం చేశారు. జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ కార్యాలయంలో గురువారం జనసేన, టిడిపి పార్టీల ఆత్మీయ సమన్వయ సమావేశం జనసేన పార్టీ నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రెడ్డి అప్పలనాయుడు, బడేటి చంటి మాట్లాడుతూ టికెట్ ఎవరికి ఇచ్చినా విజయమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. వైసీపీ అంతమే తమ ఏకైక లక్ష్యం అన్నారు. వైసీపీ పతనంఖాయమైందని, ఈనేపథ్యంలోనే జగన్మోహన్‌రెడ్డి అభ్యర్థులను మారుస్తున్నారన్నారు.. జగన్‌ను ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు. ప్రజా సంక్షేమానికి, భావి తరాల భవిష్యత్తు కోసం, మంచి సమాజం నిర్మాణానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి పనిచేస్తున్నారని చెప్పారు. క్రిమినల్స్ జగన్ రెడ్డి, అతని గ్యాంగ్ జైలుకు వెళ్లే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.. కుట్రపూరితమైన ఆలోచనతో వైసీపీ గ్యాంగ్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని టిడిపి, జనసేన కార్యకర్తలందరూ తిప్పి కొట్టి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఇరువురిలో ఎవరికి టిక్కెట్టు ఇచ్చినా పూర్తి సహకారంతో విజయమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఇరు పార్టీల్లోని నాయకులు,కార్యకర్తల్లో ఎటువంటి విభేదాలు లేవన్నారు..దుర్మార్గమైన, అరాచక పాలన చేస్తున్న వైసిపి పార్టీ మొత్తాన్ని గంగా నదిలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జనసేన, టిడిపి మైత్రీ బంధం బలంగా ఉందని బడేటి చంటి, రెడ్డి అప్పలనాయుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు పాలి ప్రసాద్, ఉప్పాల జగదీష్ బాబు, పెద్దిబోయిన శివప్రసాద్, చోడే వెంకటరత్నం, మరడాని రంగారావు, పూజారి నిరంజన్ జనసేన పార్టీ నాయకులు సిరిపల్లి ప్రసాద్, బీవీ రాఘవయ్య చౌదరి, దోనేపూడి లోవరాజు, ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నిమ్మల జ్యోతి కుమార్, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్ళు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నకిలీ 500 నోట్లు విక్రయిస్తున్న నలుగురి అరెస్ట్



**కొయ్యలగూడెం, మేజర్ న్యూస్ :** నకిలీ 500 రూపాయల నోట్లను విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై జిజే విష్ణువర్ధన్ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొయ్యలగూడెం గ్రామ శివారు ప్రధాన్ ఫ్యామిలీ దాబా వద్ద కు ద్వారకాతిరుమల మండలానికి చెందిన ఒక వ్యక్తిని కొయ్యలగూడెం లో ఉన్న దాబా వద్దకు వచ్చి 3 లక్షల రూపాయలు అసలు నగదు ఇస్తే14 లక్షల రూపాయల నకిలీ నోట్లు ఇస్తామని చెప్పడంతో అతను వాళ్ళ వద్దకు వచ్చి మాట్లాడుచుండగా తమకు వచ్చిన సమాచారం మేరకు దాబా వద్దకు తమ సిబ్బంది తో కలిసి , వీఆర్వో, వీఆర్ఏలు కలిసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్సై వివరించారు. నకిలీ నోట్లు 13 లక్షల 96 వేల రూపాయలుగా గుర్తించడం జరిగిందని అన్నారు. వీరి వద్ద నుండి ఒక కారు, స్వాధీనపరుచుకున్న నకిలీ నోట్లు ఇండియన్ బ్యాంక్ టోయ్స్ కరెన్సీ నోట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. కేసు దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ప్రశాంతికి పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రముఖుల శుభాకాంక్షలు

**భీమవరం,మేజర్‌న్యూస్:**పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు జన్మదినవేడుకసందర్భంగాగురువారంజిల్లాకలెక్టరు కార్యాల యం వశిష్టవీడియో కాన్ఫరెన్స్‌హాల్లో జిల్లాజాయింటు కలెక్టరు ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, జిల్లారెవెన్యూఅధికారిబి శివన్నారాయణ రెడ్డి,ఆర్డీవోలు కె శ్రీనివాసులు రాజు, యం అచ్యుత అంబరీష్, కెచెన్నయ్య,జిల్లా వివిధశాఖల అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి చేత కేక్ కట్ చేయించి, పూల పూల బోకేలు అందించిపుట్టినరోజు శుభాకాంక్షలను తెలియచేశారు. అనంతరం జిల్లాకలెక్టరు ఛాంబర్‌నందు శాసనమండలి చైర్మన్ కొయ్యేమోషేన్‌రాజు, రాష్ట్రపౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, రాష్ట్ర ప్రభుత్వ విఫ్, స్థానిక శాసన సభ్యులు గ్రంధి శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు కవురు. శ్రీనివాస్, క్షత్రియ కార్పోరేషన్‌చైర్మన్ పాతపాటి. శ్రీనివాసరాజు, యంబిసి చైర్మన్ పెంద్ర.వీరన్న,డిసిసిబిచైర్మన్ పివియల్ నరసింహారాజు, పాలకొల్లు నియోజకవర్గం ఇన్చార్జిగుడాల శ్రీహరిగోపాలరావు(గోపి), నరసాపురం పురపాలక సంఘం చైర్పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ, తదితరులు కలిసి పూల బోకెలు అందించి జిల్లా కలెక్టరుకు పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు.








# నరసాపురం పురపాలక సంఘము

**నరసాపురం పురపాలక సంఘము నందు 15వ ఆర్థిక సంఘం నిధులు & మున్సిపల్ సాధారణ నిధులతో వివిధ పనులు చేపట్టుటకు**

**ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు**

**ఆర్.ఓ.సి. నెం. 356/2022-ఇ-1 మరియు 467/2023-ఇ-1 మరియు ఇ-2, తేది. 28-12-2023**

| | | | |
|---|---|---|---|
| 1. | బిడ్ అమ్మకం ప్రారంభ తేది మరియు సమయం | : | 29-12-2023 ఉ॥ గం. 11.30లకు |
| 2. | బిడ్ దాఖలు ముగింపు తేది మరియు సమయం | : | 18-01-2024 సా॥ గం.4.00లకు |
| 3. | ప్రైస్ బిడ్ తెరచు మరియు సమయం | : | 18-01-2024 సా॥ గం.4.-30 |

తదుపరి వివరాలను www.eprocurement.gov.in లోని 'e' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.

కమీషనరు,
నరసాపురం మున్సిపాలిటి

నరసాపురం పురపాలక సంఘం
నరసాపురం, ఫోన్ నెం. 08814 273578


సూర్య
పశ్చిమ గోదావరి
శుక్రవారం
29 డిసెంబర్ 2023


# డిప్యూటీ సీఎంను కలిసిన ఈడా చైర్మన్ బొద్దాని



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా నియమితులైన బుద్ధాని శ్రీనివాస్ తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో తాను ఎప్పుడు ఏలూరు వెళ్లిన బొద్దాని శ్రీనివాస్ ఎంతో ఆప్యాయంగా ఉండేవారనిచెప్పారు. ఆయన సేవలను పార్టీ గుర్తించి ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీకోసం పనిచేసే కార్యకర్తలను, నాయకులను పార్టీ గుర్తిస్తుంది అనడానికి బొద్దాని శ్రీనివాస్ నియామకమే నిదర్శనమని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు, ఈడ చైర్మన్ బొద్దాని ఒకరికొకరు పరస్పరం మిఠాయిలు తినిపించుకున్నారు.

# బెత్లెహేములో వందమందికి సన్మానం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక 18 వ వార్డులో గల బెత్లహేంపేటలో గల సనమండ ఎబినేజర్ , మూరి బాబు , చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో వందమంది క్రీస్తు సంఘ సేవకులకు 100 మందికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ సనమం డ ఏలియా 60 వసంతాల క్రితం పాలకొల్లు క్రీస్తు సంఘ సువార్త స్థాపించి నేటికీ అనేక మందిని స్వస్థపరుస్తూ వారి కుమారులు ఆయన అడుగుజాడల్లో నడిచి దేదీప్యమానంగా చర్చిన ముందుకు తీసుకెళ్లడం ఆనందదాయకం అన్నారు

# న్యాయవాదుల పోరాటానికి పెరుగుతున్న మద్దతు

**– దీక్షా శిబిరాన్ని సందర్శించిన ప్రముఖులు**





**నర్సాపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నూతనముగా తీసుకొచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు నిరవధికంగా చేపడుతున్న ఆందోళనకువివిధ రాజకీయ పార్టీలు, ప్రముఖుల నుండి మద్దతు లభిస్తోంది. దీనిలో భాగంగా గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్లో చేపట్టిన నిరసన దీక్షలో పాల్గొనిప్రముఖులు మద్దతు తెలిపారు. న్యాయవాదులుసామూహిక నిరాహారదీక్ష చేశారు.

తొలుత కోర్టు నుండి ర్యాలీ నిర్వహించిన న్యాయవాదులు అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసారు.దీక్షా శిబిరాన్ని సీనియర్ న్యాయవాది జి.వి.కె.రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం వల్ల ప్రజల హక్కులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. ప్రజల భూహక్కుల రక్షణ కోసం ఇప్పటికే పలు చట్టాలు ఉన్నాయన్నారు. వాటిని కాదని తెచ్చిన కొత్త చట్టం వల్ల సమాజంలో కొత్త వివాదాలు తలెత్తుతాయన్నారు. రెవెన్యూ అధికారులునిష్పక్షపాతంగాభూ వివాదాలు పరిష్కరించే అవకాశం లేదన్నారు.శాసనమండలిసభ్యులుఇళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొత్త భూ హక్కు చట్టం వల్ల ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందన్నారు. భూ హక్కులకు సంబంధించిన వివాదాలను జిల్లాల్లో ఏర్పాటు చేసే ట్రిబ్యునళ్ళు పరిష్కరించలేవన్నారు. న్యాయస్థానాలను కాదని రెవెన్యూ అధికారులకు భూ వివాదాల పరిష్కార అధికారాన్ని అప్పగించడం తగదన్నారు. దీనివల్ల భూ హక్కులపైరాజకీయప్రాబల్యంపెరిగిప్రజలకుతీవ్ర నష్టంజరుగుతుందన్నారు.అందువల్ల వెంటనే కొత్త భూ చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.శాసనసభ లో తెలుగు దేశం పక్ష ఉపనాయకులు, పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ కొత్తగా తెచ్చిన భూ హక్కు చట్టం అత్యంత దుర్మార్గమైన చట్టమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన భూ దాహం కోసం కొత్త చట్టాన్ని తీసుకు వచ్చారన్నారు.ఈచట్టం తో ప్రజల భూములు దౌర్జన్యపూరితంగా అన్యాక్రాంతం అవుతాయన్నారు..ప్రజలరాజ్యాంగహక్కులను కాలరాస్తూ విచ్చలవిడి భూదోపిడీకోసంహడావుడిగాఈచట్టాన్ని తీసుకువచ్చారన్నారు. ఈచట్టం ప్రజలు అప్రమత్తమైవ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తక్షణమే ఈ చీకటి చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.ఈ దీక్షలో బార్ అసో నాయకులు చల్లా దానయ్య నాయుడు, అందే మణి, ఆర్.జి.కుమార్, కొప్పినీడి చిట్టి పద్మజ, బళ్ళ శ్రీహరి, నారినశ్రీనివాసరావు, సోడదాసి శ్రీధర్, దొంగ నరసింహరాజు, ఓసూరి జ్యోతి మాంగళ్య, ధనాల ఛాముండేశ్వరి, కోపల్లె శిరీష, పులపర్తి హర్షవర్ధన్, తానుకొండ సంతోష్ కుమారి, సరిపల్లి సీతాస్మిత, కంభాల స్వర్ణ, చల్లా జ్యోతి, ఆర్.జెస్సీకళ, అడబాల సుజాత, బొడ్డు ప్రగతి, పోలిశెట్టి శ్రీరఘురామారావు, పుప్పాల వెంకట కృష్ణా రావు, చేగొండి బాలాజీ, నూకల వెంకట సుబ్రమణ్యం, ఉల్లంపర్తి సత్యనారాయణ, గోడి సత్యనారాయణ, నెక్కంటి క్రాంతి కుమార్, కె.అమరేశ్వరరావు, మహమ్మద్ ఇక్బాల్ బాషా, మేడపాటి గంగాధర రెడ్డి, వైదాని నాగేశ్వరరావు, గన్నాబత్తుల వల్లభరావు, కోటిపల్లి శ్రీనివాసమూర్తి, చెన్నూరి వెంకటేశ్వరరావు, చొప్పల అశోక్, గునిశెట్టి శ్రీనివాసరావు, కొత్తపల్లి రమేష్, నక్కా కుమార్ రత్నం, కొమ్ముల నారాయణ మూర్తి, ఈదా జేసుదాసు, బోళ్ళ విశ్వేశ్వర రావు, ,మిరియాల కొండలరావు, కొప్పర్తి వెంకట్, గోరింకల వినోద్ కుమార్, కడలి వెంకట సత్యనారాయణ, మల్లపూడి మోహన్, సి.హెచ్. శ్రీరామ చంద్రమూర్తి, న్యాయవాద గుమస్తాల సంఘం నాయకులు కురెళ్ళ పాండురంగారావు తదితరులు నిరాహారదీక్షలో పాల్గొన్నారు...మాజీ శాసనసభ్యుడు కొత్తపల్లి జానకిరామ్, తెలుగు దేశం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పొత్తూరి రామరాజు, జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బొమ్మిడి నాయకర్, సి.పి.ఎం.నాయకులు కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు, సి.పి.ఐ నాయకులు నెక్కంటిసుబ్బారావు,ఆరేటి మృత్యుంజయ, బి.జె.పి.నాయకులు నారిన తాతాజీ, ఉన్నమట్ల కపర్ది,మేకల సతీష్, వై.ఎన్.కళాశాల సెక్రటరీ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు, డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియ జేసారు.

## పంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి

**జిల్లా పంచాయితీ కార్మిక సంఘ అధ్యక్షులు బంగారు కృష్ణ**




**పోలవరం,మేజర్ న్యూస్:** పంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని జిల్లా పంచాయతీ కార్మిక సంఘం బంగారు కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మండలంలో పంచాయతీ కార్మికులంతా జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. బంగారు కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జిల్లాలో పంచాయితీ కార్మికులంతా విజయవంతం చేయాలని కోరారు. ఏళ్ల తరబడి పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులంతా కనీస వేతనం లేకుండా పనిచేస్తున్నామని, అసెంబ్లీలో ప్రకటించిన 18 వేల రూపాయల వేతన జీవోని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేటికీ అమలు చేయలేకపోయారని, సుప్రీంకోర్టు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తీర్పు ఇచ్చినా అమలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్మికులకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని జీవో 101 అమలుపరచాలని, టెండరు విధానాన్ని రద్దు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని రాష్ట్ర కమిటీ చేస్తున్న పోరాటంలో ప్రతి కార్మికుడు భాగస్వామి కావాలని కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్మికులు బంగారు వెంకటేశ్వరరావు, వారా నాని, వారాపోసి, వారా నరేష్, సామేలు, మాడుగుల పెద్దింట్లు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## శివదేవుని చిక్కాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో తొలిసారిగా గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 47 రోజుల పాటు నిర్వహించనున్న మెగా క్రీడా పోటీలను గురువారం పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల గ్రామం లో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునే ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ పాలకొల్లు మండలం కన్వీనర్ విపర్తి ప్రభాకర్ దిడ్ల మనివజ్రం నడపన శ్రీనివాస్ గవర్నమెంట్ హాస్పిటల్ బోర్డ్ మెంబర్ చెన్ను విజయ్ ,మండేల బుజ్జి , తండా వికస రాజు , మేడిది శ్రీను , ర్యాలీ సుభాష్,గోట్లకుమార్,మల్లుల నరసింహస్వామి, ర్యాలీ కాశీ పద్మిని కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న హుండి లెక్కింపు





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:–** ద్వారకాధీశుని హుండీ లెక్కింపు ప్రమోద కళ్యాణం మండప ఆవరణలో గురువారం ఉదయం అత్యంత భద్రతా వలయంలో 21 రోజులకు గాను హుండీ లెక్కించగా శ్రీవారికి నగదు రూపేణా రూ 2.50.79.543/– లు అలాగే భక్తులు చే సమర్పించిన కానుకల రూపేనా బంగారం 338 గ్రాములు వెండి 7.906 గ్రాములు పాత 2000 రూ నోట్లు(16) 500 రూ నోట్లు (41)1000 (43) రూ నోట్లు అలాగే విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లు. ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు.హుండీ లెక్కింపులో దేవస్థానం సిబ్బంది మరియు శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## గ్రామ సింహాల హల్చల్



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** గ్రామంలోని ప్రధాన వీధులలో గ్రామ సింహాలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. దేవస్థానం జంట గోపురాలు వద్ద, గ్రామ ప్రధాన రహదారులపై అలాగే వీధులలో పదుల సంఖ్యలో తిరుగుతూ విహారం చేస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు, పసి పిల్లలతో వెళ్లే మహిళలు, శునకాలు వేటిన పడకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్ర : సర్పంచ్



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్ :**యువతలో ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంమని నెక్కలం గొల్లగూడెం గ్రామ సర్పంచ్ లింగవరపు రమేష్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయం పరిధిలో 3వ రోజు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగవరం రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులతో, మండల, సచివాలయ అధికారులతోకలిసి క్రికెట్,వాలీబాల్, కబడ్డీ బ్యాడ్మి ంటన్ తదితర ఆటల పోటిలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు యువతలో, క్రీడాకారుల ప్రతిభ గుర్తించి, మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే ఉద్దేశమే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడవినెక్కలంగ్రామ సర్పంచ్ వేము రాజు, మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ రాజు, ఎంఈఓ కలపాల సర్వేశ్వరావు, ఈవో ( పిఆర్ & ఆర్డి ) సిహెచ్ శేఖర్, పంచాయతీ కార్యదర్శిలు సిహెచ్ పుల్లారావు, ఏ సంగమయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చైర్ పర్సన్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి . ప్రశాంతి పుట్టినరోజు సందర్భంగా గురువారం వారి క్యాంపు కార్యాలయం నందు నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యలపై అలుపెరగని సేవలందిస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పడినఈ జిల్లాలో మీలాంటి అంకితభావంతో పని చేసేవారు ఉండటం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. కలెక్టర్కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట మచిలీపట్నం వైసీపీ ఇన్చార్జ్ బర్రె జయరాజుఉన్నారు.

## న్యాయవాదులకు జనసేన మద్దతు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**ప్రజల ఆస్తులకు భద్రత లేని భూహక్కు(యాక్ట్ 27 ఆఫ్ 2023) చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు నిర్వహిస్తున్న సామూహిక నిరాహారదీక్ష జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ మద్దతు తెలిపారు. గురువారం దీక్ష చేస్తున్న న్యాయవాదులకు నిమ్మరసం అందించి దీక్ష విరమణ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్,గంట కృష్ణ, తోట నాని, వాతాడి రమేష్, పులి భుజంగరావు, వట్టిపోలు సతీష్, బొమ్మిడి కృష్ణమూర్తి, బొమ్మిడి సునీత, తోట అరుణ, బొమ్మిడి కృష్ణ కుమారి, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, వలవల సావిత్రి, బొమ్మిడి శ్రేయ, మాదం వాసు, బెల్లంకొండ నాయుడు, బళ్ల హనుమంతు, గ్రంధి నాని, యతం మహేష్, దేశినీడి గంగాధర్, కొప్పాడి కనకరాజు, కోడె శ్రీనివాస్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గ్రూప్-11 ప్రిలిమ్స్ పరీక్షకు బి.సి.,ఎస్.సి. డి ఎస్.టి అభ్యర్థులకు ఉచిత శిక్షణ ప్రారంభం



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్, ఏలూరు వారి ఆధ్వర్యములో గ్రూప్–11 ప్రిలిమ్స్ పరీక్ష కు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బి.సి., ఎస్.సి. డి ఎస్.టి అభ్యర్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని గురువారం డిఈవో శ్యాంసుందర్ ప్రారంభించారు.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 ఫిలిమ్స్ పరీక్షలకుసన్నదమవుతున్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన బి.సి., ఎస్.సి. 5 ఎస్.టి అభ్యర్థులకు ఏలూరు బి.సి. స్టడీ సర్కిల్ కార్యాలయం నందు ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభించడమైనది. 50 రోజుల పాటు జరిగే ఉచిత శిక్షణకు గాను 69 అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనగా 32 మంది అభ్యర్థులు మొదటి రోజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏలూరు బి.సి.స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీమతి ఆర్.వి. నాగ రాణి , ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి పి. శ్యామ్ సుందర్, ఏలూరు బి.సి. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.పుష్పలత , మెంటల్ ఎబిలిటీ ఫ్యాకల్టీ .పి.ప్రసాద్ , ఇండియన్ సొసైటి ఫ్యాకల్టీ పరమేశ్వర్ మరియు బి.సి.స్టడీ సర్కిల్ సిబ్బంది హాజరయ్యారు.

# 1నుండి రూ.3వేలకు పెన్షన్ పెంపుదల




**భీమవరం,మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం జనవరి 1నుంచివైయస్సార్‌పెన్షన్‌కానుక కింద సామాజిక పెన్షన్లను 2750 రూపాయల నుంచి3000రూపాయలకు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునుట నిరుపేదలకు గొప్పవరం అని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అన్నారు.తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైయస్సార్ పెన్షన్ కానుక, వైఎస్ఆర్ చేయూత, వైయస్ఆర్ ఆసరా తదితర పథకాలను అమలులో సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, శాసనమండలి సభ్యులు కవురు. శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తిలకించారు. మొదటగా ఈ పథకాల అమలు చేయడంలో సన్నద్ధత గురించి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.క్రొత్త సంవత్సరంలో నాలుగు పథకాలు లాంఛనంగా ప్రారంభిస్తున్నామని ఒకటి 2750 నుండి 3000 వేల రూపాయలు పెన్షన్ పెంపుదల, వైయస్సార్ ఆసరా, చేయూత,విజయవాడలో సుమారు 19 ఎకరాలలో 404 కోట్ల రూపాయలతో నిర్మించిన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించడం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.ప్రతినెల ఒకటవ తారీఖునే సెలవు, పండుగ గాని సంబంధం లేకుండా గుడ్ మార్నింగ్ చెప్పి అవ్వ, తాతలకు పెన్షన్లు అందించుట చాలా మంచి కార్యక్రమం అని గర్వపడు తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సమృద్ధిగా అమలవుతున్నా యన్నారు. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా మారుమూల పల్లెల ప్రతి ఒక్కరికి తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల్లో జరిగే కార్యక్రమాలలో శాసన సభ్యులు,శాసనమండలి సభ్యులు అధికారులు పాల్గొనాలని, జిల్లా ప్రధాన కార్యాలయంలో జరిగే ప్రోగ్రామ్ లో మంత్రులు జిల్లా కలెక్టరు పాల్గొనాలని ముఖ్యమంత్రి తెలిపారు.సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా విజయవాడలో సుమారు 19 ఎకరాలలో 404 కోట్ల రూపాయలతో నిర్మించిన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని 19 న నా చేతుల మీదుగా ప్రారంభించుట ఒక గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని, ఈ కార్యక్రమం లో పాల్గొనడానికి ప్రతి సచివాలయం నుంచి 5 మందిని పంపేలా ప్రతి మండలం నుంచి బస్సులు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్రపౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, శాసనమండలి సభ్యులు కవురు. శ్రీనివాస్, క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ పాతపాటి. శ్రీనివాసరాజు,యంబిసి చైర్మన్ పెంద్ర.వీరన్న,డిసిసిబి చైర్మన్ పివియల్ నరసింహారాజు, పాలకొల్లు నియోజకవర్గం ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు ( గోపి), సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 1 నుంచి 8 వరకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమం


**జిల్లాలో 2,33,726 మందికి పెన్షన్ పెంపు**
**జనవరి నుంచి మరో 9 వేల 326 మందికి కొత్త పెన్షన్లు అందజేత**
**జిల్లాలో అన్నిరకాల పెన్షన్ల మొత్తం 2,87,845 మందికి రూ. 85.94 కోట్లు**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో 2,33,726 మందికి సంబంధించి 2024 జనవరి నుంచి పెన్షన్ రూ. 2,750/– నుంచి రూ. 3 వేలకు పెంపుదల చేయడమే కాకుండా మరో 9 వేల 326 మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్ఆర్ పెన్షన్ కానుక, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా,ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, జనవరి 1 నుంచి నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, విజయవాడలో జనవరి 19వ తేదీనడా. బిఆర్. అంభేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా జిల్లాల్లో నిర్వహించే కార్యక్రమాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని విసి హాలు నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, దెందులూరు శాసన సభ్యులు కొఠారు అబ్బయ్యచౌదరి, చింతలపూడి శాసన సభ్యులు ఉన్నమట్ల ఎలీజా, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు వైఎస్ఆర్ పెన్షన్‌కానుకకిందకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జనవరి 23వ తేదీన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం, ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్ఆర్ చేయూత,ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద ఏలూరు జిల్లాలో 2,33,726 మందికి వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులు, చర్మకార్మికులు, ఒంటరి మహిళలకు జనవరి 1వ తేదీ నుంచి రూ. 2,750/– నుంచి రూ.3వేలకు ప్రభుత్వం పెంపుదల చేసిందన్నారు. జిల్లాలో 2,33,726 మంది పెన్షన్లకు గాను పెంచిన మొత్తం కింద ప్రతినెలా అధనంగా రూ. 5.84 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అదే విదంగా వీటితోపాటు జిల్లాలో మిగిలిన ఇతర రకాల పెన్షన్ల తో కలిసి మొత్తం 2 లక్షల 87 వేల 845 మందికి రూ. 85.94 కోట్లు జనవరి 1వ తేదీ నుంచి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో జనవరి నెల నుంచి కొత్తగా మంజూరు చేసిన 9వేల 326 పెన్షన్లు ఉన్నాయన్నారు. జిల్లాలో జనవరి 23వ తేదీ నుంచి 31 వరకు వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో వైఎస్ఆర్ ఆసరా కింద 35 వేల 751 సంఘాలకు చెందిన 3 లక్షల 55 వేల 358 మహిళలకు నాలుగో విడతగా రూ. 328.34 కోట్లు విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్ఆర్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 5 నుంచి 14వ తేదీ వరకు వైఎస్ఆర్ చేయూత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో వైఎస్ఆర్ చేయూత నాలుగో విడత కింద 1,16,046 మంది లబ్దిదారులకు రూ. 217.58 కోట్లు విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఆయా పథకాల కింద మండల, గ్రామ స్థాయిలో కార్యక్రమాలువిజయవంతంగానిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## క్రీస్తు అందరికీ ప్రభువు

గుడాల శ్రీహరి గోపాలరావు పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక 18వ వార్డులో గల బెత్లహేం పేటలో గల సనమండ ఎబినేజర్ , మూరి బాబు , చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వందమంది క్రీస్తు సంఘ సేవకులకు 100 మందికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్సీపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు మాట్లాడుతూ సనమం డ ఏలియా 60 వసంతాల క్రితం పాలకొల్లు క్రీస్తు సంఘ సువార్త స్థాపించి నేటికీ అనేక మందిని స్వస్థపరుస్తూ వారి కుమారులు ఆయన అడుగు జాడల్లో నడిచి దేదీప్యమానంగా చర్చిన ముందుకు తీసుకెళ్లడం ఆనందదాయకం అన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు